REGD. NO. M. 3152

5—9—52 శుక్రవారం

# గూడూరు కాంగ్రెసు సెలక్షన్ కమిటీలో చీలిక!

ESTD: 1930
జమీన్ రైతు
THE ZAMIN RYOT. NELLORE.
2 అణాలు

| సంపుటి 24 | మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు వెంకట్రామానాయుడు<br>సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 36 |
|---|---|---|

## ఒక సభ్యుని రాజీనామా

## ఎన్నికల నిలుపుదలకు హైకోర్టులో రిట్?

ఏ ముహూర్తాన కాంగ్రెసు సెలక్షన్ బోర్డు ఏర్పడిందో ఏమోగాని, దీనికి చివరికి తెగతెంపులు చేసుకోవలసి వచ్చిందని సిద్దయ్య గారంటారు.

సిద్దయ్య కమిటీకి 26 తేది రాజీనామా దాఖలు చేశారట.

### కమిటీ వుందా? వూడిందా?

కమిటీ పనిచేస్తున్నదా? లేదా? అని కమిటీ సభ్యులలో ఒకరిద్దరినడిగితే అది వారికే తెలియదంటారు. అందులో ఒక సభ్యుడు అది అసలు కాంగ్రెసు కమిటీయే గాదని కమ్యూనిస్టు పత్రికలలో ప్రకటించి వేశాడు కూడా!

తెలుపలేంటారు.

### కులతత్వ ప్రేరణ

కాంగ్రెసు కమిటీలో ఏర్పడ్డ ఈ చీలికలు కడకు కరడుగట్టిన కులతత్వాలకు దారితీశాయి. గూడూరులో వింటూంటే, ఎవరిపోటులక్ష్మీకా రెడ్లు, కాక రెడ్లు (కులాలవారట!) పోటీ చేస్తున్నారని వినబడుతుంది. రంగారెడ్డి రెడ్ల వర్గ

### గూడూరు నామినేషన్ల గడువు పొడిగింపు

వార్డుల పునర్విభజనకు సిద్దయ్య వగైరాలు తమ ఆక్షేపణను తెలియజేసి వుండ నందున, అది పరిష్కరించుటలో కొంత ఆలస్యం జరిగినందున, నామినేషన్లు వేయు తేది పొడిగింపబడింది. ఇదివరకు నిర్ణయించినట్లు 5, 6, 8 తేదులలోగాక 16, 17, 19 తేదులలో జరుగును.

ఆలస్యమైపోయింది కాబట్టి మొదట నిర్ణయించిన వార్డులతోనే ఎన్నికలు జరపాలని ప్రభుత్వం ఆదేశించిందట.

చేస్తూ కాంటాక్ట్ కమ్యూనిస్టులలో ఒక వర్గం పూర్తిగా వ్యతిరేకిస్తున్నరట. అతను అవకాశవాదని అందువల్ల అతనిని చేస్తూకూడదని ఆ వర్గం వాదం. ఈ వర్గంలో పి. సి. రెడ్డి అంథోటి రమణయ్య వగైరాలున్నారట. సి. పి. సుబ్బయ్య వాదమే నెగ్గుతుందని, రాఘవయ్య సి. కె. ఎర్ లో చేరుతాడని ఘట్టిగా నమ్మకమ్ము.

### సిద్దయ్యతో బేరాలు

కాంగ్రెసు కమిటీనుండి చీలిపోయిన సిద్దయ్యగారు, ఇంకా తానేమి ఒక అభిప్రాయానికి రాలేదని అంటాడు. ఇది కేవలం పత్రికా విలేకరికి చెప్పవలసినదిగంగా మాటలు ధోరణిలో చెప్పారుగాని అందులో యదార్థం కనుపించదు. కమ్యూనిస్టులు సిద్దయ్యతో రాయబారాలు జరుపుతున్నారు. అరవవార్డు అభ్యర్థి విషయంలో అభిప్రాయభేదాలవల్ల తాత్కాలికంగా రాయబారాలు ఆగాయట. లేకో, లేకో ఇరువురూ ఒక అంగీకారానికి రావచ్చు.

# కులతత్వముఠికిరూపంలో సుడులుతిరుగుతున్న గూడూరు

# మునిసిపల్ రాజకీయాలు

(మా రాజకీయ పరిశీలకుడు)

గాలివానైనట్లు, చివరకు గూడూరు మునిసిపల్ రాజకీయాలు రభసగా తయారయ్యాయి.

"ఎవడబ్బ సొత్తిదం కొక్కొక్కొ ఏదవను" అనే మనస్తత్వంతో కాంగ్రెసు వాదులలో కొందరు ప్రవర్తించినందువల్లనే ఈ రాజకీయాలు ఇంత దుస్థితికివచ్చినవి.

కాంగ్రెసు వాదులచే ఏర్పరచబడ్డ సెలక్షన్ బోర్డులో, యుద్ధరమారిచే కాంగ్రెసు వాదులుగావడం, కాంగ్రెసును శిథిలాగి అత్రతిష్టపాలుగావించాలనే దురుద్దేశ్యంతోవున్న వ్యక్తులకు స్థానంలభించడం, తక్కినవారు కాంగ్రెసువాదులుగాకపోయినా, కాంగ్రెసుతో సహకరించి పనిచేయాలనే వుత్సాహమున్న నిస్వార్థపరులుగావడం, వున్న ఆ యుద్ధరు కాంగ్రెసువాదులలోకూడా ఒకరికి కాంగ్రెస్ పొత్తునడం ఇష్టంలేకపోవడం ...... తీరేవల్ల ఆ కమిటీ రద్దుచేయబడకుండానే రద్దయింది!

### వ్యక్తిద్వేషాలు

కాంగ్రెస్ సెలక్షన్ బోర్డు పనిచేయలేక పోవడానికి సిద్దయ్య - రంగారెడ్డి గారల వ్యక్తిద్వేషాలే ముఖ్య కారణంగా కనుపిస్తుంది. రంగారెడ్డి అంటే సిద్దయ్యకు గిట్టకపోవడం, సిద్దయ్య అంటే రంగారెడ్డికి ఇష్టం లేకపోవడంతో! కమిటీ కార్యకలాపాలు స్థంభించి పొయ్యాయి.

### సిద్దయ్య తప్పుకున్నాడు

మొదటినుండి కాంగ్రెస్ పార్టీ మునిసిపల్ ఎన్నికలలో పోటీ చేయడం తనకు సుతరామూ ఇష్టం లేదని, అయినప్పటికీ తానుముందే చెప్పేనని, కాని తనమాట నెగ్గలేదని, కమిటీ ఏర్పడితే దని సెలక్షన్ విధంగా జరగాల అనే విషయంలో తాను ఒక అభిప్రాయానికి రాలేకపోయామని, అందువల్ల తాను కమిటీనుండి

### విచ్చిత్తికి కారకులెవరు?

సిద్దయ్య కమిటీకి మొదటినుండి వ్యతిరేకి అనుకోండి. కమిటీలో చేరాడు. నాలుగు సమావేశాలుకూడా జరిగాయి. కాని మధ్యలో విచ్చిన్నమై పోవలసినంత అభిప్రాయభేదాలు పొడచూపుటకు కారణమేమి?

ఆదినుండి పూడి వీరరాఘవయ్యగారు కమిటీలో కల్య సారథింగా వ్యవహరిస్తున్నాడని, ఇష్టంలేక పోయినా కమిటీలో చేరి, కొంత కాలంమాడి, ఆ తర్వాత కొంతమందితో చీలి, కమ్యూనిస్టులతో చేతులుకలిపే వుద్దేశ్యంతోనే రాఘవయ్య వున్నాడని కొందరంటారు. ఇతను కాంగ్రెస్ వాదికాడని, కమ్యూనిస్టు సానుభూతి పరుడని, అలాకాకుంటే ఆంధ్ర కాంగ్రెసు అధ్యక్షుడు సంజీవరెడ్డిగారి అధ్వర్యాన జరిగిన కాంగ్రెసు వాదుల సమావేశంలో ఏర్పరచబడ్డ కమిటీ కాంగ్రెసుకమిటీ గాదని మొలా ప్రకటిస్తాడు అని వారంటారు. పి టి జ స్న్ జాయింటు ఫ్రంటులో మొదటినుండి యుగరికి స్థానంఏర్పరుపబడి వుండనికూడా తెలుస్తున్నది.

ఈ కారణాలవల్లనే రాఘవయ్యగారే కమిటీలో చీలికలుదెచ్చి, సిద్దయ్యను చేర్చుకొని, కమ్యూనిస్టులతో చేరాలని సాగిస్తున్నాడని పని

మని, సిద్దయ్య రాఘవయ్యలది కులాలమూలా అని అంటున్నారు. ఇంకా స్పష్టంగా చెప్పాలంటే రెడ్డి, బలిజ భేదాలు పెరిగిపోలు చేస్తున్నాయని చెప్పవలసివుంటుంది.

తనకు రెడ్డివర్గం గాదని వుర్పించాడికి చాటుటకు రంగారెడ్డి తోటి ఆడికేనయ్య, బెజవాడ రామలింగయ్యలను చేతిలిబట్టుకొనేటే; సిద్దయ్య ప్రభృతులు తనని బలిజమూలాగాదని రజావు చేయుంటకు వాకాటి రమణారెడ్డి వగైరాలను బొమ్మలుగా పెట్టుకున్నారని వ్యంగ్యంగా వ్యాఖ్యానిస్తున్నారు.

### కమ్యూనిస్టుల ధోరణి

రంగారెడ్డి, సిద్దయ్య వర్గాలమధ్య వచ్చిన భేదాలను కమ్యూనిస్టులు పక్రిమంగా వినియోగించుకుంటున్నారు. కులతత్వాలను ప్రేరేపించి, ఆ ఫలితాన్ని తమ పార్టీ ప్రయోజనాలకు వినియోగించుకోవాలనే తైక్యానికికూడా కమ్యూనిస్టులు దిగజారుతున్నారు. అందువల్లనే అవకాశవాదంగా, ఎన్ని రంగులు మార్చుట నైనా వారు వెనుదీయడంలేదు. కొన్ని పార్కోలు చెప్తాను మాడండి.

### రాఘవయ్య వివాదం

రాఘవయ్యను తిరిగా సి. కె. యఫ్.లోకి

## నెల్లూరు మున్సిపల్ ఎన్నికలు

—6 వ పేజీ చూడండి

ఇప్పటి ఏర్పాటు ప్రకారం సిద్దయ్యకు కమ్యూనిస్టు అభ్యర్థి అంథోటి రమణయ్య పోటీ చేయవలసివుంది. రాయబారాలు సఫలమైతే రమణయ్య మరొక పోటికి పోవలసి వుంటుంది.

### సోషలిస్టుల వైఖరి

సోషలిస్టు యువకులు, రంగారెడ్డి మనుషులు ఒక అభిప్రాయానికివచ్చి జాయింట్ గా పోటీచేసే సూచనలు కనుపిస్తున్నవి. వై. యల్. రెడ్డి ప్రభృతులు రంగారెడ్డి వర్గంలోవున్నట్లు తెలుస్తున్నది.

### కృష్ణరావుకు మొండిచేయి!

పాపం! కౌన్సిల్ సభ్యత్వానికి తిరిగి చెయ్యదలుచుకున్న ముత్యాల కృష్ణారావుకి కమ్యూనిస్టులు చివరి నిముషంలో మొండిచేయి చూపారట! ఆయన స్థానే లక్ష్మణరావు అనే అతన్ని వారి అభ్యర్థిగా నిలుపుతారట.

### రాఘవయ్యకు పోటీ

తనస్వార్థానికి అవకాశవాదంగా మునిసిపల్ రాజకీయాలలో చిచ్చుపెట్టాడని పూడి రాఘవయ్యకట్ల కొరకు అంతా సాధారణంగా వ్యతిరేకత కనుపిస్తుంది. ఏపక్షీయుల్లోనైనా ఆయన ఓటమికి అనేకరకాలైన పనిచేయాలనే అభిప్రాయం పలువురిలో వినిపించింది.

### హైకోర్టులో రిట్?

వార్డుల పునర్విభజనలో జరిగిన అక్రమాలను ప్రభుత్వం పరిశీలించపోయింది కాబట్టి, సిద్దయ్యవర్గం ఎన్నికలు జరుగనీయరాదని అట్టి టకు హైకోర్టులో రిట్ తెస్తారని అనే వార్త కూడా వినిపించింది. ఇది ఎంతవరకు యదార్థమో చూడవలసివుంది.

కథాతరంగం

# పశ్చాత్తాపం

ప్రేమచంద్

పండిత దుర్గానాథ్ కాలేజి వదిలిపెట్టగానే సంసారభారాన్ని నెత్తికెత్తుకోవాల్సి వచ్చింది. అతను దయాళుడు; ధార్మికుడు కూడా. తన సంసారం సుఖమయంగా జరిగిపోవడమే గాక, ఇతరులకు మేలును కలుగచేసే విధంగా పని చేయాలని అతని కోరిక. ఏదైనా కార్యాలయంలో గుమాస్తాగా చేరితే సంసారమేమో గడుస్తుంది కాని ఇతరులతో యేలాటి సంబంధమూ వుండదు. వకీలుపనిలో ప్రవేశిద్దామంటే రెండు కూర్చొని చదవాలి; ఎన్నెన్ని పరీక్షలు చేసినా పనికిరాకుండా వుండవచ్చు. పోలీసుశాఖలో ప్రవేశిస్తే దీనపాలన, పరోపకారం చేయడానికి వీలుంటుంది కాని వ్యతిరేకంగా; సిద్ధాంతరంగా అవినీతి దానికి ఆగారమైనది. న్యాయశాఖలో నీతి, నియమాలకు తావుంటుంది. ఇంతచేసినా అప్పటి కఠోరత, [illegible]

[illegible]

దుర్గానాథుడు అతనివద్దకెళ్లి తనకేదైనా నౌకరి చూపమని కోరాడు. విశాలసింహుడు దుర్గానాథుని క్రిందనుండి పైవరకు చూచి "అయ్యా! మీరు మావద్దవుండటం మంచిదేకానీ, కాని పరిస్థితానికి తమను నియమించడానికి మీకు తగ్గ భూమి ఏమీలేదే!" అని పెదవి విరచాడు.

"నా కొరకు ప్రత్యేక స్థానమేమీ అక్కరలేదు. నేను ఏదో ఒక పని చేయగలను. మీ యిచ్చిన జీతమివ్వండి. భూస్వాముల దగ్గర [illegible]

[illegible] కింకా కొత్త. "ఇప్పటివరకు జమీందారుల వద్ద పనిచేయాలనే ఆసక్తి కలిగియుండలేదు. ఇప్పుడె కాలేజినుండి బయటకొచ్చాను. మీరు వర్ణించిన కారణాలనుబట్టి మీవద్ద నౌకరిచేయాలని నేను కోరుటలేదు. చాలినంత జీతం పొందటంతోనే నేను తృప్తిపడుటలేదు. మీ ఇతర నౌకర్లు రైతుల గొంతులు పిసుకుతున్నారు. నేను వచ్చినా అమానిరి ప్రవర్తించను. మీకు నామీద విశ్వాసముండి సమ్మతమైతేనే నియ[illegible]

[illegible]

అనువాదం

పెనుబల్లి శ్రీనివాసులు

[illegible]

3

[illegible]



## కామినియా నూనె (రిజిష్టర్డు)

శిరోజములకు – మెదడుకు అద్భుతమైన శాస్త్రోక్తమగు తలనూనె



[illegible]

## ఓటో దిల్ బహార్ [రిజిష్టర్డు]



ఆకర్షణీయమును పరిమళము రంజకము ఈవాసన ద్రవ్యమును వాడుకొని మీరు మీ సహవాసుల ఆనందము నొందుడు.

[illegible]

శుభ్రమైన, అత్యుత్తమమైన నబ్బులు.

AGENTS:-Anglo-Indian Drug & Chemical Co, BOMBAY


కొరకు 10వ పేజీలో




## వేదాయపాళెం

వేదాయపాళెం కట్టె గూడెంలో 23 తేది రాత్రి మూడుఇండ్లలో దొంగతనాలు జరిగాయి. పాత్రసామగ్రి, గుడ్డలు పోయినవి. ఈవిధంగా యిటీవల రెండ్రోజుల తర్వాత, పూర్తిగా ఒక బ్రాహ్మణ యింటనూడ దొంగతనాలు జరిగాయి.

పోలీసులు విచారణకు గ్రామస్తులు కట్టుదిట్టము చేసుకోవటం మంచిదని మాసలహా.

* * *

## బుచ్చి కలరా

బుచ్చిలో ఆరుగురికి కలరా సోకింది. ఒక్కరు మరణించారు. వ్యాధి నివారణకు డాక్టరుగారు శ్రద్ధగా పనిచేస్తుండటం ముదావహం. ఆసుపత్రిలో యిలాంటి అంటువ్యాధి గ్రస్తులకు దూరంగా ప్రత్యేక వార్డు నిర్మాణం అవసరమని గ్రామ సేవాసంఘం వారి కోరిక.

* * *

## దొంగసారా కేసులు

కొత్తమాగొల్లులో బత్తుల వరదయ్య కొమారుడు తిరుపెయ్య, గరికపాటి బ్రహ్మయ్య కోటి సుబ్బయ్య (హరిజనులు) ల యిండ్లు గత 20 తేది సోదాచేయగా 5 సీసాలసారాయి 4 గ్యాలన్ల సారాయి కాచుటకు తగిన పరికరాలు దొరికాయి. పై ముగ్గురూ పరారీలో వున్నారు.

అదేరోజు పెనుబల్లిలో బుచ్చి సబ్ యిన్స్పెక్టరు తోమ్మిదిమంది యిండ్లు సోదాచేసి, 13 సీసాల సారాయిని, 5 గ్యాలన్ల సారా కాచుటకు అనువయిన పరికరాలు పట్టుకున్నారు. ఈ దొంగ వ్యాపారంలో ఒకరిద్దరు స్త్రీలు గూడ భాగస్వాములు! చిక్కినవారిలో స్త్రీలను బెయిల్ మీద విడుదలచేసి, ఏడుగురిని రిమాండులో వుంచారు. మిగతావారు తప్పించుకు తిరుగుతున్నారు.

చుట్టుపట్ల గ్రామములలో మద్యనిషేధం కొంచెంకొంచెంగా, బుచ్చిలోనే తోట గా వున్న దొంగసారా చీట్లాట మూలా విషయం గూడ చూడండిసార్!

* * *

## రాపూరు బాపూజీ క్లబ్బు

ప్రథమ వార్షికోత్సవం ఆగస్టు 15 తేదిన కానిస్టేబుల్ శ్రీరాములుగారి అధ్యక్షతన జరిగింది. శ్రీ యల్. వి. రత్నం, యం. ఎ. శ్రీని వాసయ్యర్ యం. ఎ. గారల ఉపన్యాసాల అనంతరం, ఆట పోటీలలో గెలుపొందినవారికి రజిత బహుమతులు బహుమతులివ్వబడెను.

బహుమతులు పొందినవారు: బ్యాట్ మింటన్ సింగల్సు - విజయ్య, డబుల్సు డి. రామకృష్ణయ్య, బి. రామమూర్తి; క్యారమ్సు డబుల్సు పాలకుర్తి, నాగభూషణంగారలు. రాత్రి 10 గంటలకు క్లబ్బు సభ్యులచే "ఇదేలోకం" అను నాటక ప్రదర్శనం జరిగింది.

* * *

## ఉదయగిరి హరిజన హాస్టల్ హెచ్చరిక

ఉదయగిరి హరిజన హాస్టలు సహాయార్థ మంటూ కొందరు వ్యాపారస్థులవద్ద, లారీల వారి వద్ద డబ్బు వసూలుచేస్తున్నారట! అట్లా వసూలు చేసే అధికారం ఎవ్వరికీ యివ్వబడ లేదు. కావున యెవ్వరూ మోసపోకుండుటకుగాను యని హాస్టల్ కార్యదర్శి హెచ్చరిక!

* * *

## మార్కాపురం తాలూకా కరువు

13 గ్రామాలను మార్కాపురం పశ్చిమ క్షేత్రం కరువు ప్రాంతంగా ప్రకటించారు. కాని ఇప్పుడు దీనికి తాలూకా అంతటా వుంది. కావున ప్రభుత్వం కనికరించి పశ్చిమ ప్రాగ్రాంలోని కోస్తు పనుల నిర్వహణకు వెంటనే ఉత్తర్వులివ్వాలని కృషీకార్ లింగారెడ్డి సుబ్బారెడ్డి విజ్ఞప్తి.


* * *

## మన్నెంవారిపల్లె

సిద్ధవటం తాలూకా యువజన కాంగ్రెస్ అడ్‌హాక్ కమిటీ 15 తేదిన కత్తెరపల్లి చిన్నప్ప రెడ్డిగారి అధ్యక్షతన సమావేశమై రెండువేల జనాభాగల ప్రతి గ్రామానికిన్నీ, అంతకన్నా చిన్న గ్రామాలు రెండు మూడింటికి కలిపి, కిరాణాకు రెండు లేక మూడు గ్రామపంచాయితీ బోర్డులు ఏర్పరచాలనియూ, ఉత్తరాది గానీ, హైదరాబాద్ గాని లేని ఆంధ్ర రాష్ట్రం ప్రస్తుతం అవసరం లేదని తీర్మానించారు.

## బర్మా కాందిశీకులు


బర్మా కాందిశీకులు యిరవైవేలమంది శ్రీకాకుళం జిల్లాలో నిరుద్యోగులై అల్లాడుతున్నారు. వారికేదైన పనిపాట్లు చూపించి ప్రభుత్వాలు ఆదుకోవాలని బారువ నుండి టి. కృష్ణవేణమ్మగారు కోరుతున్నారు.



### ఇప్పుడే పరిశీలించుకొనుడు

సర్వేశా, సర్వేశ్వరా
సర్వోపకారి ట్రాక్టరు!

దీనిని ఫెర్గూసన్ మార్గములో
మీ పొలము సమస్యలను
నివారించుకొనుటకు
ఉపయోగించుకొనుడు.



కమాని ఇంజనీరింగు కార్పొరేషను లిమిటెడ్
కమాని ఛాంబర్సు, బెల్లార్డ్ ఎస్టేటు, బొంబాయి.

డీలర్లు:- కమాని ఇంజనీరింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ – సాకర్‌మేన్షన్ – కొమ్మస్ట్రీట్ - బ్రాడ్వే – మద్రాసు, అరుణ్ ఆటోమొబయిల్సు – 103 అలెగ్జాండ్రారోడ్ - సికింద్రాబాద్.

స్టాకిస్టులు:- కామినేని ఫార్మింగ్ కార్పొరేషన్ – వరాహపట్నం & గుడివాడ, యస్. పాపన్నశెట్టి – హొస్పేట, సుందరం నన్సు – 67, బ్రిడ్జిస్టేషన్ రోడ్ – తల్లకులం - మధుర, ఫార్మింగ్ మెషనరీ & సర్వీస్ – బిసెంట్ రోడ్ - బకింగ్‌హాంపేటపోస్టు – విజయవాడ. బ్రాంచిలు:- గ్రాండ్ ట్రంక్ రోడ్ – నెల్లూరు, కొత్తపట్నంరోడ్డు – ఒంగోలు.

Edited, Printed and Published by N. Sree Ramamurthy, at the Zamin Ryot Power Press, 170 Thippurajuvari St., Nellore.